01 page 12_01 page 12.qxd 11-05-2026 PM 10:42 Page 1

కర్నూలు | నంద్యాల వార్త

12 మే 2026 మంగళవారం పేజీలు 4

# 6 కోట్లతో.. రైతు బజార్ విస్తరణకు భూమి పూజ

**: 150 మంది రైతులకు లబ్ధి**

**కర్నూల్ హాస్పిటల్ మే 11 ప్రభాతవార్త :** కర్నూలును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు నిరంతర కృషి చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ తెలిపారు. సోమవారం సిక్యాంపు రైతు బజార్ వెనుక రూ.6 కోట్ల వ్యయంతో చేపడుతున్న రైతు బజార్ విస్తరణ పనులకు మంత్రి, కర్నూలు పార్లమెంటు సభ్యుడు బస్తిపాటి నాగరాజు కలిసి భూమి పూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ 150 మంది రైతులకు

ఉపయోగపడేలా రెండు అంతస్తులతో ఆధునిక రైతు బజార్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఇందులో నీటి స్ప్రింక్లింగ్ వ్యవస్థ, డ్రిప్ సిస్టమ్, పార్కింగ్ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని, పనులను తొమ్మిది నెలల్లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. రైతు బజార్ నిర్మాణం పూర్తయ్యాక పేద ప్రజలకు రూ.15కే భోజనం అందించే అన్న క్యాంటీన్ కూడా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ మంత్రి టి.జి. భరత్ ఆధ్వర్యంలో కర్నూలులో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. హైకోర్టు బెంచ్, నూతన కలెక్టరేట్ నిర్మాణాలతో పాటు మెడికల్ కాలేజ్ రోడ్డు విస్తరణ, ట్రాఫిక్ సమస్య పరిష్కారం వంటి పనులు కూడా చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సైకిలెక్కనున్న.. ఫ్యాన్ నేతలు..!?

**: టిడిపిలో చేరనున్న వైసిపి నాయకులు : స్థానిక ఎన్నికలే లక్ష్యంగా వలసలు**

**రాజకీయ నేతలు చేసే జిమ్మిక్కులకు కొదవ ఉండదు. ఎన్నికల సమయంలో కనిపించే జంపు జిలానీల సంఖ్య భారీగానే ఉంటుంది. పార్టీలు మారడం నాయకులకు వెన్నతో పెట్టిన విద్యగా మారింది. అధికార పక్షమే ముద్దు ప్రతిపక్షమే వద్దు అన్న రీతిలో అధికారంలో ఉన్న పార్టీ వైపు నాయకులు చూస్తున్నారు.**

**ప్యాపిలి మే 11 ప్రభాతవార్త :** గతంలో టిడిపికి కంచుకోటగా ఉన్న ప్యాపిలి మండలంలో సైకిల్ హవాను తగ్గించి ప్రత్యర్థులు బలగాన్ని పెంచుకొని ఫ్యాన్ జోరును పెంచారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా సైకిల్ కు బోటాబోటి మెజార్టీ వచ్చింది. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండంతో ప్రతిపక్ష పార్టీల నేతలపై పచ్చనేతలు దృష్టి సారించి గాలం వేస్తున్నారు. అందులో భాగంగా మండలంలోని పెద్దపూజర్ల గ్రామానికి చెందిన వైకాపా అగ్రనేత సైకిల్ ఎక్కనున్నారని సమాచారం. ఆయనతోపాటు టిడిపిలో చేరి పచ్చ కండువా కప్పుకోవడానికి ఫ్యాన్ నేతలు సిద్ధమవుతున్నట్లు వినికిడి. మాజీ మంత్రి బుగ్గనకు సన్నిహితంగా ఉన్న నేతతో పాటు అనుచరులు కూడా టిడిపిలో చేరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.వేసవికాలం ఎండలకు ఫ్యాన్ స్పీడుగా తిరగక పోవడం వల్లే కొంతమంది వైసిపి నాయకులు టిడిపిలోకి చేరడానికి మంతనాలు జరుపుతున్నట్లు వినికిడి. పెద్ద పూజర్ల చెందిన వైసీపీ నాయకులను రప్పించడానికి టిడిపి నేతలు చేసిన మంతనాలు సఫలమైనట్లు సమాచారం.కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్షితులై టిడిపిలో చేరుతున్నట్లు చెప్పడానికి ఫ్యాన్ నేతలు సిద్ధమవుతున్నారనే చర్చలు సాగుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ రాజకీయ వలసల వల్ల స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయని చెప్పవచ్చు..

# సంప్రదాయబద్ధంగా.. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్..!

- **కలశ యాత్రలో 1000 మంది భక్తులు.**
- **శివపంచాక్షరీ నామలేఖన యజ్ఞం.**

**శ్రీశైలం ప్రాజెక్ట్ మే 11,ప్రభాతవార్త :** శ్రీశైల దేవస్థానంలో ధార్మిక సాంస్కృతిక కార్యక్రమాలు దేవస్థానంలో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమం సంప్రదాయ బద్ధంగా నిర్వహించబడింది. దేవస్థానం ఈవో యం. శ్రీనివాసరావు,ధర్మకర్తలమండలి ప్రత్యేక ఆహ్వానితులు,అర్చకస్వాములు, వేదపండితులు, పలువురు దేవస్థానం అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో భాగంగా ఉదయం ఆలయప్రాంగణములోని అక్కమహాదేవి అలంకారమండపంలో సహస్రకలశారాధన కార్యక్రమం నిర్వహించబడింది. ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని

పఠించారు. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది.తరువాత సహస్రకలశారాధన కార్యక్రమం జరిగింది. గంగానది పుణ్య నదీజలాలను కలశంలోకి ఆహ్వానిస్తూ కలశారాధన నిర్వహించబడింది. కలశారాధన తరువాత పుణ్యజల కలశాలను భక్తులకు అందజేయబడ్డాయి. భక్తులందరు కూడా భక్తిశ్రద్ధలతో కలశాలను తలపై ధరించి కలశయాత్రలో పాల్గొన్నారు.ఆలయ ప్రాంగణం నుంచి గంగాధర మండపం వరకు, అక్కడి నుంచి నందిగుడి

• వివరాలు 2లో

## వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట..!

**కర్నూలు అర్బన్ మే 11 ప్రభాతవార్త :** 41వ వార్డ్‌లోని వీకర్ సెక్షన్ కాలనీలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద 18 అడుగుల ఏకశిలా వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి మంచి దారిని చూపుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ, వార్డ్ నాయకులు జనార్దన్ ఆచారి, రాఘవేంద్ర, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# జై హనుమాన్..!

**: నేడు హనుమాన్ జయంతి**
**: భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నవేడుకలు**

**"కలౌ కపి వినాయకౌ " అంటే వినాయకుడు, హనుమంతుడు కలియుగంలో త్వరగా ప్రత్యక్షమయ్యే దేవుళ్లని అర్థం. ఎక్కడ రామనామం వినిపిస్తుందో.. అక్కడ ఆంజనేయుడు కచ్చితంగా ఉంటాడని భక్తుల విశ్వాసం. చైత్ర మాసంలో శుద్ధ పౌర్ణమినాడు హనుమంతుడు జన్మించినటువంటి పవిత్రమైన రోజు. యత్ర యత్ర రఘునాథ కీర్తనం తత్ర తత్ర కృతమస్తకాంజలిమ్, భాష్పవారి పరిపూర్ణ లోచనం మారుతిం నమత రాక్షసాంతకమ్ అంటే శ్రీరాముని కీర్తన జరిగే చోట హనుమంతుడు పులకితుడై అంజలి జోడించి ఉంటాడు. రాక్షసాంతకుడైన హనుమంతునికి నేను మనస్ఫూర్తిగా నమస్కరిస్తున్నాను అని అర్థం.**

**ఎమ్మిగనూరు క్రైం, మే 11 ప్రభాతవార్త :** హిందూ క్యాలెండర్ ప్రకారం హనుమాన్ జయంతిని ఏడాదిలో రెండు సార్లు నిర్వహిస్తుంటారు. కొన్ని ప్రాంతాల్లో చైత్ర మాసంలో శుద్ధ పౌర్ణమి నాడు హనుమాన్ జయంతి వేడుకలు జరుపుకోగా.. మరికొన్ని ప్రాంతాల్లో వైశాఖ దశమినాడు నిర్వహిస్తుంటారు. కేరళలో మాత్రం మార్గశిర మాసంలో హనుమాన్ జయంతి జరుపుతారు. తెలుగు హనుమాన్ జయంతి పర్వదినాన ఆ భగవంతుడిని స్మరిస్తూ నేలపై నిద్రిస్తే చాలా మంచిది. అలా నేలపై నిద్రిస్తే ఆరోగ్య సిద్ధితో పాటు వాత రోగాలు దూరమవుతాయి. శరీరం, మనస్సుపై నియంత్రణ కలుగుతుంది. రామాయణం ప్రకారం, శ్రీరామచంద్రునికి ఆంజనేయుడు అత్యంత విధేయుడు,విశ్వాసపాత్రుడు, నమ్మిన బంటుగా ఉంటాడు. హనుమంతుడు శివుని అంశతో పుట్టాడని పండితులు చెబుతుంటారు.నేడు హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆలయాలు అంగరంగ వైభవంగా ముస్తాబయ్యాయి.

**ఆ రోజు ఏం చేయాలి..?** హనుమాన్ జయంతి రోజున సూర్యోదయం సమయంలో ఆంజనేయుడిని ఆరాధించాలి. ఈరోజు హనుమాన్ భక్తులందరూ ప్రత్యేక ఉపవాసం పాటించాలి. కొన్ని నియమాలను తప్పక ఆచరించాలి. ఈ పవిత్రమైన రోజున నేలపైనే నిద్రించాలి. బ్రహ్మచర్యాన్ని కూడా అనుసరించాలి. శ్రీరాముడు, సీతాదేవి, హనుమాన్లను గుర్తు చేసుకొనేందుకు మీరు బ్రహ్మ ముహుర్తాలలో మేల్కొవాలి. తెల్లవారుజామునే నిద్ర లేచి, స్నానం చేయాలి. అనంతరం పూజా మందిరంలో లేదా దేవాలయంలో హనుమంతుడికి పూజ చేయాలి. హనుమాన్ చాలీసాతో పాటు భజరంగే మంత్రాలను పఠించాలి.

**ఆ భయాలు తొలగుతాయి.. శ్రీ వైష్ణవ గోపాల స్వామి.. పురోహిత పంచంగ కర్త**

ఆంజనేయుడు ఇప్పటికీ భూమిపై జీవిస్తున్నాడని కొన్ని గ్రంథాల ద్వారా తెలుస్తోంది. ఎందుకంటే ఆ దేవుడు చిరంజీవిగా ఉండటానికి దీవించబడ్డాడు. ఎవరైతే పవన పుత్రుడిని స్వచ్ఛమైన భక్తిభావనతో ఆరాధిస్తారో.. అలాంటి వారికి కష్టాల నుంచి విముక్తి లభించడంతో పాటు పూర్తిగా స్వేచ్ఛ లభిస్తుంది.



• వివరాలు 2లో

# ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచాలి

**: గడువులోపు దాటకుండా ప్రతి అర్జీని పరిష్కరించాలని అధికారులకు ఆదేశం**
**: రీఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టితో పెండింగ్ లేకుండా చర్యలు**
**: సిఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి**

**కర్నూలు, మే 11, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలను నిర్దేశిత గడువు (ఎస్ఎల్ఏ) దాటకుండా వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పీజీఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి పెండింగ్ లేకుండా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అధికారులు స్వయంగా అర్జిదారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ముందడుగు వేయాలని సూచించారు. అర్జిదారులకు అందజేసే ఎండార్స్‌మెంట్లు స్పష్టంగా, పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. రీ ఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని, ఎట్ టూ వ్యూ పరిధిలో ఒక్క అర్జీ కూడా పెండింగ్‌లో ఉండకూడదని ఆదేశించారు. అధికారుల లాగిన్‌లోకి వచ్చే అర్జీలను నిరంతరం పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చే అర్జీల పరిష్కారంలో వేగం, బాధ్యతతో వ్యవహరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఇంచార్జి డీఆర్వో చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సునీత, రామ సుబ్బయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇకపై మున్సిపల్ లోనే వివాహ ధ్రువీకరణ పత్రాలు ..

**: మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సందీప్ కుమార్ ..**
**ఆదోని మే11, ప్రభాతవార్త ప్రతినిధి;** పట్టణ ప్రజల సౌకర్యార్థం ఇకపై మున్సిపల్ కార్యాలయంలోనే వివాహ ధ్రువీకరణ పత్రాలు అందిస్తామని మెడికల్ హెల్త్ ఆఫీసర్ సందీప్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలో పెళ్లిచేసుకున్న వధూవరులు నెలలోగా కళ్యాణానికి సంబంధించిన పెళ్లి పత్రిక, కళ్యాణ మండపం బిల్లులు , రెండు వైపుల ఇద్దరు సాక్షులు , ఆధార్ ,పాస్పోర్ట్ సైజు ఫొటోలతో కలిపి మీకు సంబంధించిన సచివాలయాల్లో వార్డు శానిటేషన్ సెక్రటరీ ద్వారా 1000 రూపాయలు పురపాలక సంఘానికి రుసుము చెల్లించి రసీదు పొందితే చాలు మీ ఇంటి వద్దకే వివాహ

ధ్రువీకరణ పత్రం వస్తుందన్నారు. పట్టణ ప్రజలు ఈ సేవను సద్వినియోగం చేసుకోవాలన్నారు .

# టిడిపి నాయకుల పై బీజేపీ నేతలు వేట కొడవలితో.. దాడి..!

**: ఎనిమిది మందిపై హత్యాయత్నం కేసు నమోదు...**
**: కుప్పగల్ గ్రామంలో రాజకీయ ఉద్రిక్తతలకు దారితీసింది**

**ఆదోని క్రైమ్, మే 11 ప్రభాతవార్త :** ఆదోని మండలం కుప్పగల్ గ్రామంలో మూడు రోజులుగా కొనసాగుతున్న నీటి వివాదం రాజకీయ ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ ఘటనలో బీజేపీకి చెందిన మాజీ సర్పంచ్ నాగిరెడ్డి మరియు ఆయన కుటుంబ సభ్యులు టిడిపి నాయకులపై వేట కొడవళ్లు, ఇటుకలతో దాడి చేసినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. ఈ దాడిలో టిడిపి నాయకులు షణ్ముఖ, శేఖర్, తిక్కస్వామి గాయపడ్డారు. గాయపడిన వారిలో ఒకరికి తలకు తీవ్ర గాయాలు కాగా, శేఖర్‌పై జరిగిన దాడి అనంతరం ఆయనకు గుండె సంబంధిత సమస్య తలెత్తినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఘటన విషయం తెలుసుకున్న టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు, యువ నాయకుడు భూపాల్ చౌదరి ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే, ఆదోని టిడిపి ఇన్‌చార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు శేఖర్‌ను మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. టిడిపి నాయకులపై జరిగిన

దాడిని పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. గ్రామంలో మూడు రోజులుగా ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా, పెద్ద తుంబలం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనపై షణ్ముఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎనిమిది మంది వ్యక్తులపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అదనపు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై శ్రీవిద్య వెల్లడించారు.

# క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత : మంత్రి టీజీ భరత్ గుప్తా

**కర్నూలు స్పోర్ట్స్, మే 11, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలో క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, కర్నూలు స్టేడియాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని మంత్రి టీజీ భరత్ గుప్తా పేర్కొన్నారు.సోమవారం సమ్మర్ కోచింగ్ క్యాంపులను ఎంపీ బస్తిపాటి నాగరాజు,శాప్ చైర్మన్ రవి నాయుడు,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ ఎండి భరణి తో కలిసి మంత్రి సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ గుప్తా మాట్లాడుతూ శాయి స్పోర్ట్స్ హాస్టల్ ను కర్నూలు లోనే కొనసాగిస్తామని, రూ.15 లక్షల సొంత నిధులతో మరమ్మతులను ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. యువత ప్రతిరోజూ వ్యాయామం,క్రీడల్లో పాల్గొనాలని,క్రీడలను కెరీర్‌గా ఎంచుకోవాలని సూచించారు. క్రీడాకారుల సంక్షేమానికి టీజీవి ఫ్యామిలీ ముందుంటుందని అన్నారు.దశాబ్ద కాలంగా క్రీడాకారుల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు తమ కుటుంబమే ఉండి ప్రోత్సహిస్తుందని గుర్తు చేశారు. అనంతరం కర్నూలు ఎంపీ నాగరాజు మాట్లాడుతూ స్టేడియం అభివృద్ధికి ఎంపీ నిధుల నుంచి రూ.15 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. జిల్లా క్రీడాకారులు క్రమశిక్షణతో క్రీడల్లో పాల్గొని మేటి క్రీడాకారులుగా రాణించి దేశానికి సేవలందించాలని ఆకాంక్షించారు.శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ జిల్లాలో 50 సమ్మర్ క్యాంపులు,నగరంలో 25 క్రీడా శిబిరాలు నిర్వహిస్తున్నామని, శాప్ తరపున క్రీడాకారులకు డైట్,క్రీడా పరికరాలు ఉచితంగా అందిస్తున్నామని వెల్లడించారు. శాప్ వీసీ అండ్ ఎండీ భరణి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచి క్రీడా సాధన వైపు అడుగులు వేసేలా ప్రోత్సహించాలని సూచించారు. ఆరోగ్యం కోసం ప్రతిరోజు తమకు నచ్చిన క్రీడల్లో సాధన చేయాలని సూచించారు.అనంతరం కోచ్ లకు కోచ్ లకు క్రీడా పరికరాలు అందజేశారు.వివిధ క్రీడా సంఘాల ప్రతినిధుల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్, డీఎన్‌డీవో భూపతి రావు,శాయి హాస్టల్ ఇన్‌చార్జి కార్తికేయన్,క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కోచ్ ను నియమించాలని క్రీడాకారుల ప్లే కార్డుల ప్రదర్శన హాకీ కోచ్ లో నియమించాలని కోరుతూ హాకీ క్రీడాకారులు ప్లే కార్డ్స్ లను ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ చొరవ తీసుకొని హాకీ కోచ్ నియమించాలని శాప్ చైర్మన్ ను కోరగా స్పందించిన చైర్మన్ 15 రోజుల్లోగా కర్నూలుకు హాకీ కోచ్ నియమిస్తామని హామీ ఇచ్చారు.

## ట్రాక్టరు బోల్తా..

**: ఒకరు మృతి మరొకరికి గాయాలు**

**కోవెలకుంట్ల మే 11,ప్రభాతవార్త :** సంజామల మండలంలోని ముదిగేడు వద్ద ఇటుకల ట్రాక్టరు బోల్తా పడటముతో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. సోమవారము అనంతపురము జిల్లా తాడిపత్రి నుండి ఇటుకలు వేసుకుని ట్రాక్టరు కోవెలకుంట్ల వస్తుండగా సంజామల మండలంముదిగేడు వద్ద అదుపు తప్పి పోలాలోకి వెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదములో డ్రైవరు లోకేస్ అక్కడిక్కడే మృతి చెందగా మరొక వ్యక్తి సాయికుమారుకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఇతనికి కోవెలకుంట్ల ప్రభుత్వం అసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలిపిన వెంటను సంజామల యస్ఐ రమణయ్య సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని గమనించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోవెకుంట్లకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని సహించను..!

**: రహదారుల గుంతల గుర్తింపుకు ఏఐ సాంకేతికత వినియోగించాలి : తాగునీటి సరఫరా, పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : మున్సిపల్ అధికారుల సమీక్షలో మంత్రి టీజీ భరత్ గుప్తా..**

**కర్నూలు మున్సిపల్, మే 11, ప్రభాతవార్తః** నగరాభివృద్ధికి సంబంధించిన పనుల్లో ఎలాంటి జాప్యాన్ని సహించబోమని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా స్పష్టం చేశారు. సోమవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి మున్సిపల్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. గతంలో ఇచ్చిన అదేశాలపై ఆరాతీశారు. పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు అదేశించారు. నగరాన్ని స్మార్ట్‌సిటిగా తీర్చిదిద్దేందుకు అందరు సమిష్టిగా కృషిచేయాలని సూచించారు. రహదారులపై ఉన్న గుంతలను గుర్తించి వెంటనే పూడ్చేందుకు ఏఐ సాంకేతిక సహాయం తీసుకోవాలని అధికారులకు అదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన ప్రాంతాల్లో రహదారుల విస్తరణపై స్టడీ నిర్వహించాలని తెలిపారు. సుంకేసుల జలాశయం నుండి మునగాలపాటు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు పైపులైన్ పనులను వేగవంతం చేయాలని నెలలోపు పూర్తిచేయాలని సూచించారు. తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధచూపాలని అవసరమైతే అదనపు సిబ్బందిని తీసుకొని సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. గార్గేయపురం డంప్‌యార్డులో బయోమైనింగ్ పనులు, ప్లాంట్‌ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. చెత్తసేకరణకు అవసరమైన ఆటోలను త్వరలో తెప్పించాలని అధికారులకు అదేశించారు. ప్రజాధనం ఆదాచేసేలా సచివాలయాల తరలింపు అలాగే అవసరమైన మరమ్మత్తు పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు పంప్‌హౌస్ గణేష్ నగర్ ప్రాంతాల్లో భూమి కేటాయించాలని సూచించారు. పార్కుల అభివృద్ధి ప్రత్యేక శ్రద్ధచూపెట్టాలని తొలి దశలో 6 పార్కులను అభివృద్ధి చేయాలని తెలిపారు. నగరంలో పూడికతీత పనులను ప్రణాళికబద్ధంగా చేపట్టాలన్నారు. ఆస్తిపన్ను మొండి బకాయిదారులపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేశారు. టిడ్కో గృహాలపై ప్రత్యేక శ్రద్ధచూపాలని మౌలిక సదుపాయాలు కల్పించి తాగునీటి సరఫరాను మెరుగుపరచాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, ఎస్‌ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డా.ఎం రఘు, ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్, ఇంచార్జ్ సిటిప్లానర్ వైవి వెంకటరమణ, అకౌంట్స్ ఆఫీసర్, ఘునందన్, పబ్లిక్ హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరమానుదొడ్డి వద్ద డంప్ యార్డ్ ఏర్పాటు ప్రయత్నాలు విరమించాలి ..

**: జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరికి వినతిపత్రం సమర్పించిన గ్రామస్తులు..**

**ఎమ్మిగనూరు టౌన్, మే 11 ,ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు పట్టణంలోని సోగనూరు రోడ్డులో ఉన్న మున్సిపల్ డంప్ యార్డ్‌ను ఎమ్మిగనూరు మండలం పరమానుదొడ్డి, పెద్దకడుబూరు మండలం రాగిమానుదొడ్డి గ్రామాల మధ్యకు తరలించే ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి జి. నల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామస్తులతో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నల్లారెడ్డి మాట్లాడుతూ, శివన్ననగర్, టిడ్కో ఇళ్ల కాలనీ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందనే కారణంతో డంప్ యార్డ్‌ను గ్రామీణ ప్రాంతాలకు తరలించడం సమంజసం కాదన్నారు. పరమానుదొడ్డి, రాగిమానుదొడ్డి, బనవాసి ఫారం, నవోదయ స్కూల్, పవర్ గ్రిడ్, ఎల్ఎల్‌సీ కాలువ సమీపంలో డంప్ యార్డ్ ఏర్పాటు చేస్తే ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత రహదారిపై నిత్యం వందలాది మంది విద్యార్థులు, ప్రజలు, పెద్దకడుబూరు వైపు వెళ్లే ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. డంప్ యార్డ్ వల్ల దుర్వాసన, చెత్త చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు, జంతు కళేబరాలు కాలువలో కలిసే ప్రమాదం ఉందని, తద్వారా ఎమ్మిగనూరు పట్టణానికి సరఫరా అయ్యే త్రాగునీరు కలుషితం అయ్యే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం చెత్తను ఎరువుగా మార్చి కాలుష్యాన్ని తగ్గిస్తామని చెబుతోందని, అయితే అదే ప్రక్రియను ప్రస్తుతం ఉన్న ఎమ్మిగనూరు డంప్ యార్డ్ వద్ద అమలు చేయాలని సూచించారు. గ్రామ ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అధికారులు, పాలకులు డంప్ యార్డ్‌ను గ్రామాల మధ్య ఏర్పాటు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. డంప్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గొల్ల రంగన్న, లక్ష్మీనారాయణ రెడ్డి, చాకలి మల్లన్న, బోయ హనుమప్ప, బోయ ఉరుకుంద, బోయ వెంకటేశ్వర్లు, నవోదయ కుమార్, గొల్ల లక్ష్మన్న, గొల్ల నవనేపాటి, గొల్ల రాఘవేంద్ర తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## జై హనుమాన్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మీ జీవితంలో ఆనందం, శాంతి లభిస్తుంది. అంతేకాదు, శని ప్రభావం ఉండే వారు కూడా.. ఆంజనేయుడిని ఆరాధిస్తే శుభ ఫలితాలు పొందుతారు. ఆంజనేయుని ఆశీర్వాదం పొందడానికి, హనుమాన్ జయంతి రోజున ఆ దేవునికి సువాసన కలిగిన నూనె, సింధూరాన్ని అర్పించాలి. ఈ రోజున సుందరకాండ పారాయణం, రామలక్ష్మణ చరితం, భజరంగబలి పఠనం చేయాలి. శివుని అంశ, వాయు పుత్రుడు.. అర్జునుడికి ప్రియ సఖుడు.. శ్రీరామదాసుడు.. ఎర్రని కన్నులుగలవాడు.. అమిత విక్రముడు.. సాగరాన్ని దాటినవాడు.. లంకలో సీతమ్మ శోకాన్ని హరించినవాడు.. సంజీవని తెచ్చి లక్ష్మణుని ప్రాణాలు కాపాడినవాడు.. పది తలలున్న రావణుని గర్వం అణచినవాడు.. ఈ హనుమంతుని నామాలు ప్రయాణం సమయంలో, నిద్రపోయే ముందు స్మరించిన వారికి చావు గురించి భయం ఉండదు. వీరికి సర్వత్రా విజయం సిద్ధిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయి. ఈరోజు హనుమంతునికి పూజలు చేసి ఆరాధిస్తే శని బాధలు తొలగడంతో పాటు ఆరోగ్య సిద్ధి, మానసిక ప్రశాంతత, భూత ప్రేత పిశాచ భయాల నుంచి విముక్తి కలుగుతుంది.

## సంప్రదాయబద్ధంగా.. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** నుంచి మల్లికార్జునసదన్ మీదుగా క్షేత్రపాలకుడైన బయలువీరభద్రస్వామి ఆలయం వరకు ఈ కలశయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా బయలువీరభద్ర స్వామివారికి విశేషపూజాదికాలు, ఆలయం నుంచి గంగాధర మండపం మీదుగా ఆలయప్రాంగణం వరకు కలశయాత్ర కొనసాగించబడింది. కలశయాత్ర అనంతరం శ్రీవృద్ధమల్లికార్జున స్వామివారికి శాస్త్రోక్తంగా కలశాభిషేకం జరిపించబడింది. ఈ కలశయాత్రలో సుమారు 1000 మంది భక్తులు పాల్గొన్నారు. కలశయాత్రలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీస్వామి వారి అలంకార దర్శనం, అమ్మవార్ల దర్శనం కల్పించబడింది. కలశయాత్ర తరువాత శివపంచాక్షరీ నామలేఖన యజ్ఞ కార్యక్రమం ప్రారంభించబడింది. భక్తులందరు కూడా శివపంచాక్షరీ మంత్రాన్ని వ్రాయడం జరిగింది. ఈ శివపంచాక్షరి పుస్తకాలను శ్రీస్వామిఅమ్మవార్లకు సమర్పించడం జరుగుతుంది.

**ధార్మిక సాంస్కృతిక కార్యక్రమాలు :** సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమంలో భాగంగానే ఈ సాయంకాలం గంగాధర మండపం వద్ద ఏర్పాటు చేయబడిన ప్రత్యేక వేదిక వద్ద పలు ధార్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. కాగా ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ సోమనాథ ఆలయంపై దాడి జరిగి 1000 సంవత్సరాలు మరియు ఆలయ పునర్నిర్మాణం జరిగి 75సంవత్సరాల సందర్భంగా భారత ప్రభుత్వ సాంస్కృతికశాఖ దేశవ్యాప్తంగా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరున పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా దేవదాయశాఖ ఉత్తర్వుల మేరకు సోమవారం నాడు దేవస్థానం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. అందుకే సమాజానికి దిశానిర్దేశం చేసే వ్యవస్థలో దేవాలయానికి ఎంతో ప్రత్యేకస్థానముందన్నారు. ధర్మం అనేది సమాజాన్ని సక్రమమార్గంలో నడిపిస్తుందన్నారు. ధర్మాచరణ వల్ల పటిష్టమైన సమాజం ఏర్పడుతుందన్నారు.

## ట్రాఫిక్ అంతరాయము లేకుండా సహకరించండి

**: రోడ్లను ఆక్రమిస్తే చర్యలు..**

**కోవెలకుంట్ల మే 11,ప్రభాతవార్త:** పట్టణంలో పెరిగినజనాభా, వాహనాల రద్దీతో ట్రాఫిక్ సమస్య తలెతున్నది దానికి ప్రతి ఒక్కరు సహకరించాలని సిఐ హనుమంతునాయక్, యస్ఐ మల్లిఖార్జునరెడ్డి కోరారు. సోమవారము పట్టణంలోని యస్‌బిఐ రోడ్డువెంట ఉన్న ట్రాఫిక్ సమస్యను నివారించడానికి సిఐ,యస్‌ఐలు రంగ ప్రవేశము చేశారు. పట్టణంలో జనాబా పెరగడము అలదాగేవాహనాలు కూడా గణనీయంగా పెరగడముతో ట్రాపింక్ సమస్య ఉత్పన్నము అవుతుందని దానిని నివారించడానికి ప్రతి ఒక్కను సహకిరించాలని కోరారు. ముఖ్యంగా దుఖాణందారులు, వాహనాలు రోడ్డు మీద నిలబెట్టి గంటల తరబడి వ్యాపారులు చేస్తుంటే ట్రాపిక్‌కు పూర్తిఅనంతరాయము కలుగుతున్నది చెప్పారు. రోడ్ల మీద వహనాలు ఎక్కడ పడితే అక్కడి అపితే బైకులను స్వాదీనము చేసుకోవడము. జరుగుతుందని చెప్పారు. ట్రాపిక్ సమస్యకు ఎవరు అంతరాయం కలిగించిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి

**ఆదోని క్రైమ్, మే 11, ప్రభాతవార్త :** ఆదోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయనగర్ కాలనీకి చెందిన నాగరాజు (36) కుటుంబ సమస్యల కారణంగా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నాగరాజు స్థానికంగా ఉన్న బృందావనం హోటల్‌లో సర్వర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. అతనికి భార్య ఈరమ్మతో పాటు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురైన నాగరాజు ఆదోని బైపాస్ సమీపంలోని చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసినట్టు సిఐ రామలింగమయ్య దర్యాప్తు చేపట్టారు.

## సంతకాలు చేయకుండ ఆగ్రహం వ్యక్తం..

**ప్యాపిలి, మే 11, ప్రభాతవార్త :** గ్రామాల నుండి అధికారుల సంతకాల కోసం రెవెన్యూ కార్యాలయానికి వస్తే సంతకాలు చేయకుండా ప్రజలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ఎస్ నంద్యాల జిల్లా అధ్యక్షులు హుసేనాపురం చిన్న నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల నుండి రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతకాల కోసం కొస్తే మళ్లీ పెడతామని, పరిశీలిస్తామని మీరు వెళ్లిపోవాలని కోపంతో చెబుతున్నారని విమర్శించారు. ఆదర్శ పాఠశాలలకు, హాస్టల్లో విద్యార్థులకు సంబంధించి నకుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలపై సంతకాలు చేయడానికి అధికారులు సమయం లేదని చెప్పడంతో పాటు కోపాన్ని వ్యక్తం చేయడాన్ని ఖండించారు. ప్రజల కోసం పనిచేయాల్సిన అధికారులకు సంతకాలు చేయడానికి టైం లేదంటే మరి వారు ఏమి చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు..

## బాపురంలో తాగునీటి ఎద్దడి

**హాలహర్వి, మే 11, ప్రభాతవార్త;** మండల పరిధిలోని బాపురం గ్రామంలో మూడు రోజుల నుంచి తాగునీటి ఎద్దడి ఏర్పడింది. తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బాపురం రిజర్వాయర్ నుంచి దాఆపు 26 గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతుంది. పంపింగ్ మోటార్ చెడిపోవడంతో కుళాయిలకు తాగునీటి సరరా నిలిచిపోయింది. పంపింగ్ మోటార్‌కు మరమ్మతులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. పంపింగ్ మోటార్ చెడిపోవడంతో దాదాపు 26 గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంపింగ్ మోటార్‌కు మరమ్మతులు చేసి తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లాను అగ్రస్థానములో నిలుపడానిక అన్ని శాఖలు సమన్వంతో పని చేయాలి

**నంద్యాల టౌన్, మే 11, ప్రభాతవార్త :** జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని శాఖలు సమన్వయముతో పని చేసి జిల్లానుఅగ్రస్థానములో నిలుపాలని కలెక్టరు రాజకుమారి అదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతరము వివిద శాఖల పనితీరుపై సమీక్ష చేపట్టారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రజలు పూర్తిగా సంతృప్తి చెందే విదముగా నాణ్యతతో పరిష్కారించాలని స్పష్మటు చేశారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయముతో పని చేసి జిల్లాను అన్ని రంగాలో అగ్రస్థానములో నిలపాలని అధికారులకు సూచించారు. ప్రతివారము అర్జీఓలు కనీసము 5నుండి 6 మంది అర్జిదారులుతో మాట్లాడి వారి అబిప్రాయాను ఉక్సెల్ షిట్‌తో పాటు వాయిస్ లేదా వీడియో రికార్డింగ్ రూపములో రూపొందించి సియంఓ కార్యాలయానిక పంపాలని కలెక్టరు అదేశించారు.

## ప్రజా అర్జీలు లేని జిల్లాగా నంద్యాల రూపుదిద్దాలి..!

**: ప్రతి శుక్రవారము నియోజక వర్గ స్థాయిలతో పిజిఆర్‌యస్ కార్యక్రమాలు**

**నంద్యాల, మే 11, ప్రభాతవార్తప్రతినిధి :** ప్రజా సమస్యలనుక్షేత్రస్థాయిలోనే పూర్తిస్థాయిలో పరిష్కరించి ప్రజా అర్జీలు లేని జిల్లాగా నంద్యాలను తీర్చిదిదేందుకు అధికారులు సమన్వయములో పని చేయియాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదేశించారు. సోమవారము కలెక్టరేట్‌హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరము వివిద అంశాలపై జిల్లా స్థాయి అదికారులతో సమీక్షించారు. ఈకార్యక్రమంలో డిఅర్ఓ రాంనాయక్ జిల్లా అదికారులు పాల్గొన్నారు. ఈసందర్భమగూ కలెక్టరు మాట్లాడుతూ ప్రతి సోమవారము 9.30 గంటలకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని క్రమబద్దంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ఎదురయ్యే సమస్యలపై అవగాహణ పెంపొందించేందుకు అర్డిఓలు తప్పనిసరిగా జిల్లా కేంద్రములోనిర్వహించే పిజిఅర్‌యస్ కార్యక్రమానికి హాజరు కావాలని అదేశించారు. ప్రజా సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించే లక్ష్యంతో ప్రతి నెఉలలోని శుక్రవారాల్లో నియోజక వర్గాల వారిగా ప్రత్యేక పిజిఅర్‌యస్ కార్యక్రమాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి కలెక్టర్ల సమావేషములో అదేశించినట్లు తెలిపారు. ఒకే వారంలో అన్ని సమస్యలలు పరిస్కారించడము సాద్యం కాక పోవడముతో నెలలోని అన్ని శుక్రవారాల్లో ఒకే నియోజక వర్గంపై ప్రత్యేక దృష్టి సారించడము ద్వారా సమస్యలను సమగ్రంగా పరిస్కరించేఅవకాశము ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో కేటాయించిన నియోజకవర్గనెంబర్ల అదారముగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు కలెక్టరు తెలిపారు. అందులో బాగంగా 134 ఆళ్లగడ్డ నియోజక వర్గంలో మే నుండి జూన్ వరకు 135 శ్రీశైలంనియోజక వర్గంలో జూన్ నుంచి జులై వరకు 136 నందికొట్కూరు నియోజక వర్గంలో జులై నుంచి అగస్టు వరకు 138 పాణ్య నియోజకవర్గంలో అగస్టు నుండి సెప్టెంబరు వరకు 193 నంద్యాల నియోజక వర్గంలో సెప్టెంబరు నుండి అక్టోబరు వరకు 140బనగానపల్లె నియోజక వర్గంలో అక్టోబరు నుండి నంవబరు వరకు 141 డోన్ నియోజక వర్గంలోనంవబరు నుండి డిశంబరు వరకు ప్రతి శుక్రవారము పిజిఅర్‌యస్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సదరు కార్యక్రమాల రోజుల్లో ప్రజాప్రతినిదులు అయా నియోజక వర్గాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ సెలవులు వచ్చిన సందర్భంలో గురువారము లేదా శనివారము నిర్వహించే అవకాశము ఉంటుందని అవసరమైతే సెలవు రోజుల్లో కూడా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్దంగా ఉండాలని కలెక్టరు తెలిపారు. ఇందుకు సంబందించి మండల మున్సుపల్ కలెక్టరేట్ అదికారులు సమన్వయముతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని అదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కారానికి సంబందించి అర్థిక అర్థికేతర అంశాల్లో నంద్యాల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానములో నిలిచిందని కలెక్టరు పేర్కొన్నారు. అలాగే స్థూల దేశీయోత్పత్తిసూచికల్లో 18వ స్థానములో కీ పెర్‌పర్మెన్స్ ఇండికెటర్లలో మెరుగైన ప్రగతి నమోదు చేసినట్లు తెలిపారు. మండలాలల్లో తాగునీరు పారాశుధ్య సమస్యలు తలెత్తకుండా సంచాయితీమరియు మున్సుపలన అదికారులు క్షేత్రస్థాయిలోవిస్తృతంగా పర్యటించాలని అదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు స్పష్టమైన కార్యచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు.

## మూడు దశాబ్దాల నుండి కాని సమస్యకు 6నెలల్లో పరిస్కారము..

**నంద్యాల, మే 11, ప్రభాతవార్తప్రతినిధి :** అ గ్రామంలోని బిసి కాలనీ నిత్యము తటాకాలను తలపిస్తున్న ఎందరికి సమస్యను చూపించి వివరించి వినతి పత్రాలు ఇచ్చిన వాటిని చిత్తుకాగితాలకే పరిమితము చేశారు 30 సంవత్సరాలు పరిస్కారము కాని సమస్యలను ఒక్క అరుమాసాల్లో పరిస్కరించి గ్రామస్తుల చేత శబాస్ అనిపించుకుంటూ ఏకంగా అగ్రామ అడవడుచుగా అబివర్ణించుకుంటున్నారు. అ గ్రామమే భూపనపాడుప్రజా సమస్యలను కేవలము ఫైళ్లకే పరిమితము చేయకుండా క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిస్కారము చేపితే గ్రామాల రూపురూఖలు ఎలా మారుతాయే మన కలెక్టరు రాజకుమారి భూపనపాడు గ్రామాన్ని చక్కని ఉదాహారణగా చూపించారు. నేటి పరిస్థితికి అద్దము పట్టుతున్నది. అలాంటి సంఘటన సోమవారము కలెక్టరేట్‌లోని పిజిఅర్‌యస్‌హాల్లో కలెక్టరు రాజకుమారిని బారీ గజమాలతో సత్కారించడము కాకుండా అడపడుచుగా వర్ణించుకుని చీర సారే (కుంకుమ; పసుపు, గాజులు) ఇచ్చిసత్కరించిన వైనము జరిగింది. గ్రామస్తులు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా మౌళిక వసతుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భూపనపాడు బిసి కాలనీకి జిల్లా కలెక్టరు చొరవతో కొత్త జీవము లబించిందన్నారు. గత మూడు దశాబద్దాలుగా కాలనీలో సరైన రహదారులు డ్రైనేజి వ్యవస్థ లేక తీవ్ర ఇబ్బందులు పడేవారమని తెలిపారు. ప్రతి వర్షకాలంలో మోకాళ్ల లోతు వరకు నీరు నిలిచిపోవడముతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లెందుకు ట్రాక్టర్లు ఎడ్లబండ్లను అశ్రయించాల్సిన పరిస్థితి నెలకొనేదని వివరించారు. గ్రామ ప్రజల సమస్మయలను తెలుసుకున్న జిల్లా కలెక్టరు రాజకుమారి వర్షంలోనే కాలనీ వీదులన్నీ తిరగి పరిస్థితిని పరిశీలించారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించిన అమె వెంటనే సంబందిత అదికారులకు అదేశాలు జారీ చేసి సిసిరోడ్డు సమగ్ర డ్రైనేజి నిర్మాణ పనులను మంజూరు చేయించారని పేర్కొన్నారు. అమె ప్రత్యేక చొరవతో కేవలము అరు నెలల్లోనే పనులు పూర్తిఅయి గ్రామలోని వీదులు పూర్తిగా మారాయని గ్రామస్తులు అనందము వ్యక్తం చేశారు. ప్రస్తుతము వర్షం కురిసిన నీరు నిల్వ లేకుండా డ్రైనేజీ ద్వారా సాఫిగా వెళ్లా పోతుందని అదునిక సదుపాయాలతో కూడిన రహదారులు అందుబాటులోకి రావడముతో గ్రామ ప్రజల జీవన పరిస్థితులు మెరుగు పడ్డాయని తెలిపారు. కలెక్టరు మట్లాడుతూ ఈ విజయం ఒక్కరి కీషి పలితము కాదని ఇంజనీరింగ్ శఖాతో పాటు అన్ని విబాగాల అదికారుల సమిష్టి కృసి వల్లె సాద్యమైందన్నారు. గ్రామ ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాల కంటే గ్రామాబివృద్ధి, ఉమ్మడి సమస్యల పరిస్కారానికి ఏకమై కృసి చేయడము తనను ఎంతో అకట్టుకుందని చెప్పారు. తక్కువ సమయంలో నాణ్యతతో పనులు పూఐర్తి చేసిన అదికారులను అమె అబినందించారు. తమపై చూపిన ప్రేమాబినాలకు భూపనపాడు గ్రామ ప్రజలకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ అబివృద్ధిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లుతున్న కలెక్టరు సేవకులను గ్రామస్తులు కొనియాడారు. ఇలాంటి అదికారులు .జిల్లాకు గర్వకారణమని వారుపేర్కొన్నారు.

## భవన నిర్మాణ అనుమతులు మరింత సులభం

**– నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**





**కర్నూలు మున్సిపల్, మే 11, ప్రభాతవార్తః** భవన నిర్మాణలు, లేఅవుట్‌లకు సంబం ధించిన అనుమతుల ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం మరింత సులభతరం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. సోమవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఉమ్మడి కర్నూలు అనంతపురం జిల్లాలకు చెందిన పురపాలక, నగరపాలక సంస్థల ప్రణాళిక సిబ్బంది, లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్‌లకు ఏపీ పట్టణాభివృద్ధిశాఖ ప్రవేశపెట్టిన ఏపీడిపిఎంఎస్2.0 అన్‌లైన్ విధానంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏపీడిపిఎంఎస్ సాఫ్ట్‌టెక్ డైరెక్టర్ సంధ్య, ప్రసాద్, సంజయ్ బృందం పవర్‌పాయింట్ ప్రజేంషన్ ద్వారా కొత్త విధానంలోని ముఖ్య అంశాలను విపులంగా వివరించారు. తాజా అన్‌లైన్ విధానం ద్వారా ఇల్లు, అపార్టుమెంట్‌లు వాణిజ్యభవనాల నిరా ్మణాలకు సంబంధించిన అనుమతులను సులభంగా ధరఖాస్తుచేసి వేగంగా పొందవచ్చని తెలిపారు. అలాగే భూములను ప్లాట్‌లు విభజించి విక్రయించేందుకు అవసరమైన లేఅవుట్ అనుమతులు అన్‌లైన్ ద్వారా పొందేవిధంగా వ్యవస్థ రూపొందించినట్లు తెలిపారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఏపీడిపిఎంఎస్2.0 ద్వారా నిరా ్మణ లేఅవుట్ అనుమతుల జారీప్రక్రియ మరింత పారదర్శకంగా వేగవంతంగా మారిందన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టు తిరగాల్సిన అవసరం లేకుండా అన్‌లైన్ ద్వారానే ధరకాస్తు నుంచి అనుమతి వరకు అన్ని సేవలను పొందవచ్చన్నారు. ఈవిధానంతో సమయం ఆదా కావడంతో పాటు సేవల నాణ్యత కూడ మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో అనంతపురం ప్రాంతీయ సంచాలకులు కెఎండి ఇసాక్, ఇంచార్జ్ సిటిప్లానర్ వైవి వెంకటరమణ, కుడా పీఓలు బి విజయ్ భాస్కర్, యు మోహన్‌కుమార్, ఏపీడీపీఎంఎస్ సాఫ్ట్‌టెక్ డైరెక్టర్ సంధ్య, క్రెడాయ్ చైర్మన్ గోరంట్ల రమణ, క్రెడాయ్ అధ్యక్షులు జె సురేష్‌కుమార్, లెస్పా చైర్మన్ మురళిమోహన్‌రావు, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ పాల్గొన్నారు.

## రైతులు రాయితీపై వ్యవసాయ పనిముట్లు సద్వినియోగం చేసుకోండి

**ఆత్మకూరు, మే 11, ప్రభాతవార్త :** వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతులకు వివిధ రకాల పనిముట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హేమలత చెప్పారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 5 వ తేదీ నుండి 19వ తేదీ వరకు రైతులు ఈసీడ్.ఏపీ.జీవోవి.ఇన్/ ఎఫ్ఎం వెబ్సైట్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు .ట్రాక్టర్లు( 40 హెచ్.పీ ), మినీ ట్రాక్టర్లు, ట్రాక్టర్ పనిముట్లు ,స్ప్రేయర్లు, పవర్ టిల్లర్లు ,పంట కోత నూర్పిడి యంత్రాలు విత్తన గొర్రులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ వ్యవసాయ యాంత్రికరణకు భూమిని కలిగి ఉన్న రైతులు ,ఆర్.వో.ఎఫ్.ఆర్ రైతులు అర్హులు .అలాగే 2024 25 సం" లో సబ్సిడీని పొందిన లబ్ధిదారులు అర్హులు కాదు అని తెలిపారు. చిన్న, సన్నకారు ,ఎస్సీ ,ఎస్టీ ,మహిళా రైతులకు యూనిట్ ధరలో 50 సబ్సిడీ మరియు ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ అందజేయబడినని తెలిపారు. రైతులు తమ రైతు సేవా కేంద్రాల్లో రైతు సేవా కేంద్ర సిబ్బంది ద్వారా లేదా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత లబ్ధిదారులను జాయింట్ కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కర్నూల్‌కు బస్సుల సంఖ్య పెంచాలి : కాంగ్రెస్ పార్టీ..

**ఎమ్మిగనూరు టౌన్, మే 11, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన కర్నూల్‌కు ఎమ్మిగనూరు నుంచి ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆర్టీసీ డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడుకు వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ కాసింవలి మాట్లాడుతూ ఉదయం, సాయంత్రం వేళల్లో సరిపడా బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కర్నూల్, గూడూరు, మంత్రాలయం, ఆదోని, కోసిగి, ఉరుకుంద, పత్తికొండ, ఐజా రూట్లలో బస్సుల కొరత కారణంగా ప్రయాణికులు బస్టాండ్‌లో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందన్నారు. కొన్ని చోట్ల స్టాపింగ్ ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్సులు ఆగకపోవడంతో ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రతిరోజూ వేలాది మంది కర్నూల్‌కు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో బస్సుల సంఖ్య పెంచి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎమ్మిగనూరు ఆర్టీసీ బస్టాండ్‌లో ఫ్యాన్లు, త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడు ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విరేష్ యాదవ్, ముస్తఫా, అబ్దుల్ రహామాన్, అసిఫ్, గోల్డ్ రఫీక్, అజయ్ పాల్గొన్నారు.

## హోరాహోరీగా క్రికెట్ పోటీలు

**హొళగుంద, మే 11, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలో ఘనంగా నిర్వహిస్తున్న ఈ.అనసూయమ్మ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టుకుంటూ ఉత్కంఠభరితంగా కొనసాగుతోంది. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తూ యువ క్రీడాకారులకు మంచి వేదికగా నిలుస్తోందని టీడీపీ యువ నాయకులు ఈబీజీ లక్ష్మీనారాయణ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ఆయన పాల్గొని యువకులను ఉత్సాహపరిచారు. నెరణికితండా, సిరుగుప్ప జట్లు తలపడగా, ఇరు జట్ల ఆటగాళ్ల అద్భుత ప్రదర్శనతో ప్రేక్షకులను అలరించారు. చివరి వరకు హోరాహోరీగా సాగింఇ. ఈ సందర్భంగా టీడీపీ యువ నాయకులు ఈబీజీ లక్ష్మీనారాయణ్‌గౌడ్ మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుఉడు ఈబీజీ లక్ష్మీనారాయణగౌడ్‌తో పాటు టీడీపీ మాజీ మండల కన్వీనర్ వీరన్నగౌడ్, జనసేన మండల కన్వీనర్ అశోక్, టీడీపీ మంల మైనార్టీ అధ్యక్షుడు ముల్లా మోయిన్, టీడీపీ యువ నాయకులు ల్యాబ్ గిరి, పవన్, అమాన్ మల్లయ్య పాల్గొన్నారు.

## ప్రజా, రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**: జలధార్-జలహారతి కార్యక్రమాన్ని ప్రారంభించిన చైర్మన్**



**దేవనకొండ, మే 11, ప్రభాతవార్త;** ప్రజా, రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని జిల్లెడబుడకల గ్రామంలో జలధార్-జలహారతి కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకంలో చెరువులోని సారవంతమైన ఒండ్రుమట్టిని రైతుల పొలాలకు ట్రాక్టర్లకు ఉపాధి కూలీల ద్వారా వేసి తోలే కార్యక్రమానికి రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే ఇలాంటి పనులు చేపట్టడం ద్వారా రైతుల పొలాలు సారవంతం పెరిగి అధిక దిగుబడిని పొందగలరని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజశేఖర్, ఉపాధి హామీ రైతులు, ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మకూరు కేవీకే స్టేడియంలో 8 రకాల క్రీడలు

**ఆత్మకూరు, మే 11, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘంలో కేవీకే క్రీడా మైదానాల్లో 8 రకాల క్రీడలు నిర్వహిస్తున్న ఏకైక స్టేడియం ఆత్మకూర్ కేవీకే స్టేడియం అని ఏపీ స్పోర్ట్స్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. స్టేడియం లో సంవత్సరంలో ప్రతినెల ఏదో ఒక క్రీడ నిర్వహిస్తున్నారని వాటితో పాటు క్రీడల్లో ప్రతిభ చూపి రాష్ట్ర జాతీయ స్థాయిలో సెలెక్షన్స్ తెచ్చుకుంటున్నారని ఇంతలా స్టేడియం లో క్రీడాకారులకు అండగా నిలిచిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ని రాష్ట్రం లో ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు క్రీడాకారులకు అన్ని విధాలుగా శిక్షణ ఇస్తూ ప్రోత్సహిస్తున్న ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా స్టేడియం ఇంచార్జి జునైద్ బాషా వాలీబాల్ కోచ్ నిమ్మి.కృష్ణ ను స్పోర్ట్స్ చైర్మన్ రవి నాయుడు ప్రత్యేకంగా అభినందించారు అనంతరం సోమవారం కర్నూలు పట్టణంలోని డివిఆర్ హోటల్ లో ఆత్మకూరు కేవీకే స్టేడియం లో శ్రీశైలం ఎమ్మెల్యే.బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే వేసవి శిక్షణ క్రీడలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఖోఖో,కబడ్డీ,షూటింగ్ బాల్ శిక్షకులు మధు,చాంద్ బాషా, బద్రూ జమా పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం..

**గడివేముల, మే 11, ప్రభాతవార్త;** మండలంలోని దుర్వేసి బాట సమీపాన శ్రీ గురుసాయి స్కూల్ యాజమాన్యం ఏరాసు లక్ష్మి దేవి, ఏరాసు నాగప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమ వారం ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతి ష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ఏరాసు లక్ష్మీ దేవి, ఏరాసు నాగ ప్రతాపరెడ్డి, ఏరాసు వెంకట రత్నమ్మ, ఏరాసు వెంకటకృష్ణారెడ్డి ఆధ్వ ర్యంలో ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్టను ఉదయం 8 గంటల కు యంత్రాభిషేకం, ప్రభాత పూజ దీక్ష, ప్రతిష్టాంగ హోమాలు, ఉదయం 9;36 గంటలకు యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్టా కక్షజ్వాల, కుష్మాండబలి, బలిదానం, పూర్ణా హుతి, కార్యక్రమాలను నిర్వహించి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో దాదాపు1500 మంది భక్తులు పాల్గొని శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టను విజయవంతం చేశారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. విగ్రహప్రతిష్ట కార్య క్రమానికి హాజరైన ప్రముఖులకు శ్రీ గురుసాయి స్కూల్ కరస్పాండెంట్ ఏరాసు నాగప్రతాప్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా అభిషేకాలు నిర్వహిస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు నిర్వహించాలని శ్రీ గురుస్వామి స్కూల్ యాజమాన్యం ఏరాసు నాగప్రతాప్‌రెడ్డి తెలిపారు.

**– శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న సీఐ :** పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి శ్రీ ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్టలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రయాణికుల కోసం నిర్మించిన బస్‌షెల్టర్‌ను ప్రారం భించారు. సీఐ మాట్లాడుతూ స్వామివారి విగ్రహ ప్రతిష్టలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఆంజనేయస్వామి వారి ఆశీస్సులు అందరికీ కలగాలన్నారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట చేసిన ప్రదేశాన్ని హనుమాన్ జంక్షన్ దుర్వేసిబాటగా నామకరణం చేయడం చాలా సంతోషకరమన్నారు. విద్యార్థులచే నిర్వహించిన కోలాటంను తిలకించారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవం

**నందికొట్కూరు,మే 11,ప్రభాతవార్త:** పట్టణంలోని రాజవీధిలోని రామాలయం వద్ద ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవం అశేష భక్త జనుల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. సోమవారం రాముల వారి దేవాలయం కమిటీఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్ఛరణ లతో ఉదయం నుండి శ్రీరాములవారికి విశేష పూజలు, అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తజనులు జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటే భక్తిపారవశంగా నినాదాలు చేస్తుండగా ధ్వజస్థంభ ప్రతిష్ట నిర్వహించారు. భక్తులకు అన్నదాన వితరణ చేశారు. కమీటీ నిర్వాహాకులు ఎస్.శ్రీనువాసులు, ఉపేంద్రరెడ్డి, గోవిందురెడ్డి, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బొందిమాడుగులలో కాలువలు క్లీనింగ్

**: ప్రభాతవార్త కథనానికి అదిరిపోయే రెస్పాన్స్**

**తుగ్గలి,మే 11,ప్రభాతవార్త:** అధికారుల మొద్దు నిద్రను ప్రభాతవార్త వదిలించింది.బొందిమాడుగుల గ్రామంలో కాలువలు పూడిపోయి ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్న తీరుపై సోమవారం ప్రచురితమైన కథనం అధికార యంత్రాంగంలో కదలిక తెచ్చింది. వార్త ప్రచురితమైన వెంటనే మేల్కొన్న పంచాయితీశాఖ అధికారులు సోమవారం గ్రామంలో ప్రత్యేక పారిశుద్య డ్రైవ్ చేపట్టారు. గ్రామ పారిశుద్యంపై ప్రభాతవార్త ఎండగట్టిన తీరుకు స్పందించిన ఉన్నతాధికారుల ఆదేశాలతో స్తానిక పంచాయితీ సిబ్బంది రంగంలోకి దిగారు. ప్రధానంగా ప్రమాదాలకు కారణమవుతున్న శికంకర్ షాపు సమీపంలోని డ్రైనేజీలను పారిశుద్ధ్య కార్మీకుల సాయంతో క్లీన్ చేయించారు. తమ కష్టాలను పత్రికా ముఖంగా చాటిచెప్పిన ప్రభాతవార్త పై గ్రామస్తులు ప్రశంసల జల్లుకురిపిస్తున్నారు. ఇకపై కాలువలు పూడిపోకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని పంచాయితీ కార్యదర్వి సిబ్బందిని హెచ్చరించారు. మొత్తానికి ప్రభాతవార్త కథనం బొందిమాడుగుల గ్రామస్తులకు మురుగు కష్టాల నుండి విముక్తి కలిగించిందని స్తానికులు తెలిపారు.

## భారీ ర్యాలీ తో నిరసన తెలిపిన శ్రీశైలం నీటి ముంపు భాధితులు

**నందికొట్కూరు, మే 11, ప్రభాతవార్త:** శ్రీశైలం నీటి ముంపు భాధితులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయటంలో ఘోరంగా విఫలమైందని నీఠి ముంపు భాధితులు, జమ్మన్న, సిపిఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు విమర్శించారు. గత 47 రోజులుగా 98 జీవో ప్రకారం ఉద్యోగవకాశాలు కల్పించాలని రిలే నిరాహార దీక్షలు చేస్తున్న నీటి ముంపు భాధితులు సోమవారం బస్టాండు నుండి పటేల్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి సమస్యను విన్నవించిన కూడా పట్టించు కోవడం లేదని, నీటి ముంపు గ్రామాల ప్రజల త్యాగాల వలనే నేడు లక్షలాది ఎకరాలకు సాగునీరు, 1470 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో రాష్ట్రం అభివృద్దిలో ఉందని, అయితే మాగోడు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన పాలకులు, అధికారులు స్పందించి 98జీవో ప్రకారం మాకు న్యాయం చేయాలని, అంత వరకు పోరాటం చేస్తామని వారు తెలిపారు. ర్యాలీ చేస్తున్న నీటి ముంపు భాధితులకు వాల్మికి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుజ్జుల గౌరీశ్వరనాయుడు పాల్గొని సంఘీభావం తెలిపారు. జయన్న, నాగేంద్రుడు, రాజారావు, మౌలాలి, సాలమ్మ,రాణి శ్యామలమ్మ, యశోదమ్మ, లింగాల శ్రీనువాసులు, ఎస్.బీబీ పాల్గొన్నారు.

## హామిల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

**– వైఎసా ్సర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిశోర్‌రెడ్డి**

**కర్నూలు మున్సిపల్, మే 11, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిశోర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయినా ప్రజలకు ఇచ్చిన హామిల్లో కొత్త పింఛన్లు, మహిళలకు ఆర్థికసాయం, యువతకు ఉద్యోగ కల్పన, బీసీలకు యాభై ఏండ్లకే పెన్షన్ వంటి హామిలు కేవలం మాటలకు పరిమితం అయ్యాయన్నారు. ముఖ్యంగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని రైతుల సమస్యలపైన ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారన్నారు. జిల్లా కేంద్రమైన నంద్యాల మార్కెట్‌యార్డులో రైతులకు పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. ఆళ్లగడ్డ మారె ్కట్‌యార్డులో పంటలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసిన పాపాన పోలేదన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నప్పటికి పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి మొక్కజొన్న, జొన్న తదితర పంటలకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## కార్మికుల వివరాలు సేకరించండి

**– మంత్రాలయం సీఐ దస్తగిరిబాబు**

**మంత్రాలయం, మే 11, ప్రభాతవార్త;** ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి పొందుతున్న కార్మికుల వివరాలు సేకరించాలని మంత్రాలయం సీఐ దస్తగిరిబాబు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రాలయం పోలీస్ సర్కిల్ పరిధిలోని భవన నిర్మాణ కాంట్రాక్టర్లు, హోటల్ యజమానులు, లాడ్జ్ యజమానులు, నివాస గృహాల యజ మానులు, వ్యాపార సంస్థల యజమానులు, ఇటుక బట్టీల యజ మానులు, గోదాముల యజమానులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన కార్మికులను పనిలో ఉంచుకున్న వారి వివరాలను తెలియజేయాలన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులను పనిలో చేర్చుకునేటప్పుడు వారి పూర్తి వివరాలు సేకరించి సంబంధిత పోలీస్‌స్టేషన్ వద్ద నమోదు చేయించడం ప్రతి యజమాని, కాంట్రాక్టర్ బాధ్యత అని తెలిపారు. ఈ క్రమంలో ఎవరి వద్ద అయితే ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు పనిచేస్తున్నారో వారు తమ వద్ద పనిచేస్తున్న ప్రతి కార్మికుడిని రెండు లేదా మూడు రోజుల్లోగా మంత్రాలయం పోలీస్‌స్టేషన్‌కు తీసుకురావాలన్నారు. అలాగే ఆ కార్మికుల పూర్తి పేరు, తండ్రి పేరు, స్వస్థల చిరునామా, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, గతంలో పనిచేసిన ప్రదేశం, ప్రస్తుతం పనిచేస్తున్న ప్రదేశం, యజమాని పేరు, కాంట్రాక్టర్ పేరు, ఫోటోలు అవసరమైన వివరాలను ప్రొఫార్మాలో పూర్తి చేసి సమర్పించాలన్నారు. ఇటీవల కాలంలో వివిధ ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తులు కార్మికుల పేరుతో వచ్చి అనుమానస్పద కార్యకలాపాలకు పాల్పడిన సందర్భాలు ఉన్నాయన్నారు. నేరాల నివారణకు పోలీసుశాఖ చర్యలు తీసుకుంటుందన్నారు.

## పని చేసిన వారికి తక్కువ.. చేయనివారికి ఎక్కువ.. వేతనాలు..!

**– ఉపాధి పనులలో లీలలు**

**పత్తికొండ, మే 11, ప్రభాతవార్త:** అయిన వారికి కంచాలు కాని వారికి ఆకులలో అన్న చందంగా ఉపాది పని చేసిన కూలీలకువేతనం తక్కువ చేయనివారికి ఎక్కువ వేతనాలు ఇది ఉపాది పనులలో లీలలు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీవి రామన్ పథకం ఫేస్ యాప్‌లోకూడా సీనియర్ మేటీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు కలిసి కష్టపడ్డ కూలీల కడుపు కొడుతుండడంలో కూలీలు మండిపడుతున్నారు. ఇదే మని ప్రశ్నిస్తే మీ ఫేస్ యాప్ పని చేయదు లేదంటే ఆ గ్రూపుకంతా కూలీలు రద్దు. కూలీలకు పని చూపెట్టాలంటే మాకెంత నీకెంత అని లింక్ పెడతారు ఒకే అంటే పని చూపిస్తారు లేదంటే నో వర్కు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో మోసాలు జరుగుతున్నాయని బిజెపి ప్రభుత్వం జీవి రామన్ పథకం లో మోసాలు జరగకూడదని ఫేస్ యాఫ్ పెట్టినప్పటికి కూడా మోసాలు యథేచ్ఛగా జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పత్తికొండ పట్టణంలో ఉపాధి హామీ పథకంలో ఎవరికి దొరికినంత వారు దోచుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఉపాధి పథకంలో అమలు పరచేది ఎవరు ఇలాంటి అధికారులపైనా ఎవరు చర్యలు తీసుకుంటారో ఎవరికి అర్థం కానీ పరిస్థితిల్లో ఉంది. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పత్తికొండ మండలంలో ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాల్సిన భాధ్యత ఉన్నథాధికారులకు ఎంతైన ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

## అభయాంజనేయస్వామివార్లకు బైరెడ్డి ప్రత్యేక పూజలు

**: మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరరెడ్డికి గ్రామప్రజలు ఘనస్వాగతం**

**పగిడ్యాల, మే 11, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామములో నూతన ఆలయాలలో వెలసిన శ్రీఅభయాంజనేయ స్వామి వారలను సోమవారం తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్రకార్యదర్శి మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరరెడ్డి స్వామివారలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. బైరెడ్డి నెహ్రూనగర్ గ్రామము చేరుకోగానే గ్రామస్తులు మేళతాళాలలతో ఘనస్వాగతం పలికారు. గ్రామములో రెండు కమిటీలు రెండు శ్రీఅభయాంజనేయ స్వామివారల నూతన ఆలయాలు నిర్మాణం చేపట్టి రెండు ధ్వజ స్థంబాలను, స్వామి వారల విగ్రహాలను అత్యంతవైభవంగా భక్తి శ్రద్ధలతో ప్రతిష్టింపజేశారు. రెండు అభయాంజనేయ స్వామివారల ఆలయాలలో బైరెడ్డి రాజశేఖరరెడ్డి విశేషపూజలు చేశారు. ధ్వజస్థంబా లను దర్శనం చేసుకొన్నారు. గ్రామములో ఐక్యత, ఆధ్యాత్మిక భావం పెంపొందించేందుకు కృషిచేసిన గ్రామస్తులను బైరెడ్డి అభినందించారు. శ్రీఅభయాంజనేయస్వామి నెహ్రూనగర్ గ్రామాన్ని సుభిక్షంగా చూడాలనీ స్వామివారికి పూజలు చేసినట్లు బైరెడ్డి రాజశేఖరరెడ్డి తెలిపారు. మాజీ సర్పంచ్ కట్టుబడి శ్రీనివాసులు నాయుడు, కట్టుబడి బాబు, బాలవీరయ్య, మల్లయ్య, రవీంద్రారెడ్డి, వీభూదినాయుడు, బలరాముడు,మునిరంగడు, మురళీ, మహేష్, ధర్మక్షేత్ర, జయరాముడు పాల్గొన్నారు. గ్రామస్తులు మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరరెడ్డిని దుశ్శాలువాలు కప్పిపూలమాలలతో ఘనంగా సన్మాంచేశారు.

## సమగ్రశిక్షా కేజిబీవీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**పగిడ్యాల, మే 11, ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సమగ్ర శిక్షా పథకం కింద పనిచేస్తున్న కా ంట్రాక్ట్, అవుట్‌సోర్సి ంగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనీ కోరుతూ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌ను కలిసేందుకు ఈ నెల 15వతేదీన నిర్వహించనున్న మహాపాదయాత్రకు అనుమతి ఇవ్వాలనీ కోరుతూ సోమవారం మండల విద్యాశాఖాధికారులు పి.సుభాన్, యర్రం మురళీమోహన్‌రెడ్డిలకు ఏపి.సమగ్రశిక్షా కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సి ంగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఫెడరేషన్ మండల శాఖ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతూన్నమన్నారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీల ప్రకారంకాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామనీ హెచ్ఆర్ పాలసీ సమాన పనికి సమానవేతనం కల్పిస్తామనీ ఎన్నికల సందర్బంగా ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకులధరలు పెరిగిపోవడంతో జీవన వ్యయంకారణంగా తమ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 15వతేదీన ఉదయం విజయవాడ ప్రకాశం బ్యారేజ్ నుండి విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌నివాసం వరకు కుటుంబసభ్యులతో మహాపాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. మినిమమ్ టైమ్ స్కేల్, డిఏ హెచ్ఆర్ఏ అమలుచేయాలి, ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగులను కాంట్రాక్ట్‌విధానంలోకి మార్చాలి. పదవీవిరమణ వయసు 62సంవత్సరాలకు పెంచాలి, సమగ్రశిక్షా లో పనిచేసిన ఉద్యోగులకు డిఎస్‌సి నందు వెయిటేజ్ ఇవ్వాలి. మెడికల్ లీవ్స్ మంజూరు చేయాలి.ఎక్స్‌గ్రేసియా 20లక్షలు పెంచాలి, కారుణ్యనియామకాలు చేపట్టాలి మహిళలకు చైల్డ్‌కేర్ లీవ్‌లు మంజూరు చేయాలనీ కోరారు. ఎంఆర్పీలు ఇ.రామకృష్ణగౌడు, బి.మధుబాబు, ఎ.మల్లికార్జునగౌడు, యం.నాగమధునాయుడు, ఆర్.రామకృష్ణయ్య, పి.సోమేసుడు పాల్గొన్నారు.

## రామన్న మృతి.. మార్కెట్‌లో విషాదము..

**నంద్యాల మున్సుపాల్టి, మే 11, ప్రభాతవార్త :** నంద్యాల కూరగాయల మార్కెట్ రంగంలో అరు దశాబ్దాలుగా విశిష్ట సేవలు అందించి వ్యాపార వేత్తగా మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించిన టారామన్న సోమవారము తెల్లవారుజామున మృతి చెందడములతో మార్కెట్‌లో విషాదఛాలయలు అలముకున్నాయి అయన మృతికి సంతాపము తెలిపారు.

## వైసిపి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీయంయల్ఏ

**నంద్యాల మున్సుపాల్టి, మే 11, ప్రభాతవార్త :** నంద్యాల నియోజక వర్గంలోని వైసిపి నాయకల కుటుంబాలను మాజీ యంయల్ఏ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి ఎమ్మెల్సీ ఇసాకుభాష శ్రీశైలం మాజీ యంయల్ఏ శిల్పాచక్రపానిరెడ్డిలు కలిసి పరామర్శించారు. శిల్పారవి మాట్లాడుతూ ఎటువంటి ఇబ్బందులు కష్టాలు వచ్చినా వారికి వైసిపి పార్టి మరియు శిల్పా కుటుంబము అండగా ఉంటుందిన ఎవరు అద్దైర్యపడవద్దని నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి

**– ఎంఈఓ-2 కబీర్‌సాబ్**

**హొళగుంద, మే 11, ప్రభాతవార్త;** పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని ఎంఈఓ-2 కబీర్‌సాబ్, హెచ్ఎం పరమేష్, సిఆర్‌పీ తుకారాం అన్నారు. సోమవారం బడిపిలుస్తోంది కార్యక్రమాన్ని మండలంలోని మార్లమడికి గ్రామంలో నిర్వహించారు. బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి పిల్లలను ప్రాథమిక పాఠశాలలో చేర్చుకోవడం జరిగిందన్నారు. ప్రైవేట్ పాఠశలల్లో చదువుతున్న విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, భోజనం, వసతి సౌకర్యాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## కనకాద్రిపల్లెలో మహిళలకు అవగాహన సదస్సు

**కొలిమిగుండ్ల, మే 11, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకాద్రిపల్లెలో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు, ఎస్ఐ, ఆళ్లగడ్డ శక్తి టీమ్ ఇంచార్జ్ ఎస్ఐ నగినా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చిట్టెమ్మ, పొదుపు సంఘం సీసీ కిశోర్‌రెడ్డి, గ్రామ టీడీపీ నాయకులు విఆర్ లక్ష్మిరెడ్డి, మాజీ సర్పంచ్ శివశంకర్ శక్తియాప్ యొక్క ప్రాధాన్యత, సైబర్ క్రైం, మహిళల భద్రత, మహిళలు తెలుసుకోవాల్సిన చట్టాలు, ఫోక్సో చట్టం, బాల్య వివాహాలు, 112, 1930, 1091, శక్తిటీమ్ 7993485111 తదితర వివరాల గురించి సదస్సులో మహిళలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ర్యాలీగా వెళ్లి మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామంలోని మహిళలందరు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

**మంత్రాలయం, మే 11, ప్రభాతవార్త;** రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లను అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మంత్రాలయం మండల వ్యవసాయ అధికారి(ఏఓ) జీరా గణేష్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక కార్యాలయంలో మాట్లాడారు. వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్ పరికరాలు, స్ప్రేర్ పంపులు, రోటవేటర్, వేరుశనగ మిషన్, పవర్ టిల్లర్స్ సబ్సిడీ కింద ఇవ్వడం జరుగుతుందన్నారు. కావాల్సిన రైతులు మీసేవా ద్వారా గానీ రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీతో, జనరల్ కేటగిరికి చెందిన రైతులకు 40 శాతం సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈనెల 19వ తేదీ చివరిలోపు రైతులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రైతు ఎంపిక లాటరీ ద్వారా ఉంటుందన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**– సబ్‌కలెక్టర్‌ను కలిసి విన్నవించిన విశ్వహిందూ ధర్మ అనుబంధ సంస్థ నాయకులు..**

**ఆదోనిలీగల్, మే 11, ప్రభాతవార్త;** మండలంలోని సంతేకూడ్లూరు గ్రామంలోని శ్రీ కళ్యాణ బసవేశ్వరస్వామి దేవాలయం పక్కన ఉన్న గ్రామకంఠంలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు, హిందూ ధర్మ అనుబంధ సంస్థ నాయకులు కన్నె జగదీష్ అన్నారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్ మధుసూదన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ గతంలో పలుమార్లు ప్రభుత్వ అధికారులకు ఈ విషయంపై విన్నవించినా చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్రమార్కుల చేతిలో అనధికార నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సామాన్య ప్రజలకు కనబడుతున్న కట్టడాలు అధికారులకు కనిపించవా అని సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన సబ్‌కలెక్టర్ వెంటనే ప్రభుత్వ భూమిని సా ్వధీనం చేసుకోవాలని, ఆ కట్టడాలను తీసివేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు, హిందూ ధర్మ అనుబంధ సంస్థ నాయకులు పాల్గొన్నారు.

## పెండెకంటి ఆంజినేయస్వామి విగ్రహం ఊరేగింపు..

**: 13న ఆలయ ప్రారంభోత్సవం..నూతన విగ్రహ ప్రతిష్టాపన..**

**కోసిగి, మే 11, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోసిగిలోని రంగప్పగట్టు, మౌంట్ కార్మెల్ పాఠశాల సమీపంలో వెలసిన శ్రీ పెండెకల్లు కుల బాంధవ్యుడైన శ్రీ పెండెకంటి ఆంజినేయ స్వామి నూతన ఆలయం ప్రారం భోత్సవం, విగ్రహ, ధ్వజ స్థంభం, గోపుర కలశ స్థాపన, ముఖ్యంగా ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఈ నెల 13వ తేదిన అత్యంత వైభవంగా ప్రజలు నిర్వహిస్తునన్నారు.. ఇందులో భాగంగానే సోమవారం ఆంజినేయస్వామి నూతన విగ్రహం, గోపుర కలశాలు, ఉత్సవమూర్తి విగ్రహాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. కాగా పెండెకంటి వారసులు అధిక సంఖ్యలో పాల్గొని కోసిగిలోని కడపాలెం వీదిలో ఉన్న ఆంజినేయస్వామి ఆలయం నుండి మహిళలు, భక్తులు కలశాలతో, దప్పులతో పురవీధుల గుండా ఊరేగింపుగా పొలంలో వెలసిన ఆలయం వద్దకు చేరుకున్నారు.. అనంతరం ఆలయం ప్రాంగణంలో గంగాపూజ, గోపూజ, ఆలయ ప్రవేశం, ధ్వజారోహణ, జలాధివాసం, కలశస్తాపనం లాంటి భక్తి పూజలను చేసారు.. ఇక సాయంకాలం మహాగణపతి పూజ, కంకణ వస్త్రపూజ, స్వస్తి పుణ్యాహవాచనం, హోమాలు చేపట్టారు. అలాగే మంగళవారం విగ్రహాలకు విశేష అభిషేకం, పంచకలశ పూజ, నవగ్రహపూజ, అష్టదిక్పాలక పూజ, వాస్తుపూజ, ధాన్యాదివాసం, నవగ్రహ హోమం, రుద్రహోమం, సుదర్శన హోమం, దేవతాకళాన్యాసం తదితర పూజలను చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ పెద్దలు తెలిపారు.. ఈ నెల ఈ నెల 13వ తేది తెల్లవారుజామున నూతన విగ్రహ, గోపుర కలశం, ధ్వజస్థంబ ప్రతిష్టాపన కార్య క్రమాలు చేపడుతున్నట్లు పెద్దలు తెలిపారు.. దీని ద్వారా భక్తాదులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు..

## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

**– ఇన్‌చార్జి ఏఓ మునెమ్మ**

**దేవనకొండ, మే 11, ప్రభాతవార్త;** రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లను అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జి మండల వ్యవసాయ అధికారిణి(ఏఓ) మునెమ్మ తెలిపారు. సోమవారం ఆమె స్థానిక కార్యాలయంలో మాట్లాడారు. వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్ పరికరాలు, స్ప్రేర్ పంపులు, రోటవేటర్, వేరుశనగ మిషన్, పవర్ టిల్లర్స్ సబ్సిడీ కింద ఇవ్వడం జరుగుతుందన్నారు. కావాల్సిన రైతులు మీసేవా ద్వారా గానీ రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీతో, జనరల్ కేటగిరికి చెందిన రైతులకు 40 శాతం సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈనెల 19వ తేదీ చివరిలోపు రైతులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రైతు ఎంపిక లాటరీ ద్వారా ఉంటుందన్నారు.

## వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తుల ఆహ్వానం

**గడివేముల, మే 11, ప్రభాతవార్త;** రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లను అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గడివేముల మండల వ్యవసాయ అధికారి(ఏఓ) పవన్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక కార్యాలయంలో మాట్లాడారు. వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్ పరికరాలు, స్ప్రేర్ పంపులు, రోటవేటర్, వేరుశనగ మిషన్, పవర్ టిల్లర్స్ సబ్సిడీ కింద ఇవ్వడం జరుగుతుందన్నారు. కావాల్సిన రైతులు మీసేవా ద్వారా గానీ రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీతో, జనరల్ కేటగిరికి చెందిన రైతులకు 40 శాతం సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈనెల 19వ తేదీ చివరిలోపు రైతులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రైతు ఎంపిక లాటరీ ద్వారా ఉంటుందన్నారు.

## విద్యార్థులు సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి




**పగిడ్యాల, మే 11, ప్రభాతవార్త :** విద్యార్థులు సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి ఆధ్వర్యంలో సోమవారం వేసవి విజ్ఞాన శిభిరము నిర్వహించారు. గ్రంథాలయ అధికారిణి మాట్లాడుతూ విద్యార్థులు బయటతిరగకుండా గ్రంథాలయానికి వచ్చి నచ్చిన పుస్తకాలను చదివి విజ్ఞానం పెంపొందించుకోవచ్చున్నారు. ఆదేవిధంగా విజ్ఞానంతోపాటు చెస్, క్యారమ్స్, క్రికెట్ మొదలగు ఆటలను ఆడుకోవచ్చాను, విద్యార్థులకు ఇంగ్లీషు గ్రామర్‌లో పాస్టెన్స్ (భూతకాలం) గురించి సీనియర్ ఉపాధ్యాయులు మల్లేశ్వరరావు వివరించారు. విద్యార్థులకు బిస్కెట్లు, చాక్‌లెట్లు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

04 page 12_04 page 12.qxd 11-05-2026 PM 10:43 Page 1



# మంత్రాలయం భక్తులకు.. ఊరట

**: లాడ్జీల దోపిడీకి చెక్ పెట్టిన శ్రీ మఠం పీఠాధిపతులు కీలక నిర్ణయం**

**మంత్రాలయం టౌన్ మే 11 ప్రభాతవార్త :**

రాఘవేంద్ర స్వామి దర్శనం కోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారు. పట్టణంలోని ప్రైవేట్ లాడ్జీల యజమానులు గదుల ధరలను విపరీతంగా పెంచి భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో, శ్రీ మఠం యంత్రాంగం అప్రమత్తమై భక్తులకు అండగా నిలిచింది.బయట ప్రైవేట్ లాడ్జీల దోపిడీ నుండి భక్తులను రక్షించేందుకు శ్రీ మఠం ఆధ్వర్యంలోని వసతి గదుల వివరాలను ఇప్పుడు బహిరంగంగా మైకుల ద్వారా ప్రకటిస్తున్నారు. బృందావన్ గార్డెన్, డివిజి, రాఘవేంద్ర సర్కిల్ సమీపంలోని సిఆర్వో ఆఫీస్, 100 రూమ్స్ బ్లాక్ మరియు శ్రీ మఠం రిసెప్షన్ కౌంటర్లు ఉన్న ప్రాంతాలలో ఖాళీగా ఉన్న గదుల వివరాలను ఎప్పటికప్పుడు భక్తులకు మైక్ లో తెలియజేస్తున్నారు. దీనివల్ల సామాన్య భక్తులు తక్కువ ధరకే మఠం వసతి గదులను పొందుతున్నారు. ఇది భక్తులకు ఆర్థికంగా పెద్ద ఉపశమనం కలిగిస్తోంది.కేవలం వసతి సౌకర్యాలే కాకుండా, మంత్రాలయ క్షేత్ర రూపురేఖలను మార్చే దిశగా శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా దక్షిణ కారిడార్ నిర్మాణ పనులు ప్రస్తుతం శరవేగంగా

జరుగుతున్నాయి. ఈ నిర్మాణం పూర్తయితే భక్తుల రాకపోకలకు మరింత వెసులుబాటు కలగడంతో పాటు, క్షేత్రం మరింత ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనుంది. అంతేగాకుండా భక్తుల సౌకర్యార్థం భక్తుల సౌకర్యార్థం భానుడి వేడి తగలకుండా శ్రీ మఠం కారిడార్ లో చలువ పందిళ్ళు ఏర్పాటు చేసి నీడను కల్పిస్తున్నారు.భక్తుల సౌకర్యమే మా ప్రథమ ప్రాధాన్యత అని, లాడ్జీల దోపిడీకి అడ్డుకట్ట వేయడంతో పాటు మంత్రాలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే శ్రీ మఠం లక్ష్యమని మఠం వర్గాలు వెల్లడించాయి. శ్రీ మఠం తీసుకుంటున్న ఈ చర్యల పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పారదర్శకత, స్వామీజీ దూరదృష్టి మంత్రాలయం పుణ్యక్షేత్ర అభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**: ఆదోని ఇంచార్జ్ సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడి**

**ఆదోని మే 11 ప్రభాతవార్త :**

ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారుల కు ఇంచార్జ్ సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులను స్వీకరించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణాలు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, తాగునీరు, విద్యుత్, రహదారులు తదితర సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను అధికారులకు సమర్పించారు. ప్రతి వినతిని సంబంధిత శాఖ అధికారులకు ఎండార్స్ చేస్తూ, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ సబ్ కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజలకు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం కలుగుతోందని, ఈ వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయపు పరిపాలన అధికారి వసుంధర, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## జనరద్దీ ప్రాంతాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

**– నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూలు మున్సిపల్, మే 11, ప్రభాతవార్తః**

నగరంలో జనరద్దీ ఎక్కువగా ఉండే రైతు బజార్లు, మార్కెట్‌యార్డులు, పూలబజార్ వంటి ప్రాంతాల్లో పరిశుభ్రతపై శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. సోమవారం ఆయన కొండారెడ్డి బురుజు సమీపంలోని పూలబజార్, సీ క్యాంపు, రైతు బజార్, వినాయక ఘాట్ వద్ద కేసీ కెనాల్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నిత్యం జనరద్దీ ఉండే ప్రజా సమూహ ప్రాంతాల్లో పరిశుభ్రత పనులపై తప్పనిసరిగా ప్రత్యేక దృష్టిసారించాలని సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని గార్బేజ్ పాయింట్లు లేకుండచూడాలన్నారు. కొత్తగా కొనుగోలుచేసిన ట్రాక్టర్ ట్రాలీలోనే వ్యర్థాలను వేసేలా నిర్వాహకులకు వ్యాపారస్థులకు చైతన్యం కల్పించాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్నక్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీచేశారు. స్వచ్ఛత పనుల విషయంలో ప్రభుత్వ అదేశాల అమలులో నిర్లక్ష్యం ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. స్వచ్ఛత పట్ల సిరియస్ లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డా.ఎం రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, జిలాని, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అటోనగరులో.. 100 కోట్ల స్కాం ..!

**నంద్యాల, క్రైమ్ మే 11, ప్రభాతవార్త :**

నంద్యాల జిల్లాలోని అటో నగరులో 100 కోట్ల స్కామ్ జరిగిందని మాజీయంయల్ఎ భూమా బ్రహ్మనందరెడ్డి సంచలన ఆరోపన చేశారు. అటో నగరులో నిబందనలకు విరుద్దంగా స్థలాలను రిజిష్టర్లు చేయిస్తున్నారని న్యాయం చేయాలని కాలనీ వాసులు మాజీ యంయల్ఎకు వివరించగా సోమవారము వారిన వెంట బెట్టుకుని జిల్లా యస్పి, కలెక్టరుకు వినతిపత్రము అందించారు. ఇక్కడ సుమారు 100కోట్ల స్కాంజరిగిందని దానిపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. నంద్యాల ఉప ఎన్నికల సమయంలో నాటి నేటి ముఖ్యమంత్రి కార్మికులు ఇళ్ల స్థలాలు కావాలని భూములు కేటాయించి అవి రిజిష్టరు అయ్యేలా చేశారని చెప్పారు. నాడు కేవలము 300మందిక ఇచ్చామని చెప్పారు.అయితే 2019 తర్వాత వైసిపి ప్రభుత్వంఅ దికారములోకి వచ్చిన పాత కమిటిన రద్దు చేసి కొత్తగ వైసిపి నాయకులు,కౌన్సులర్లు రంగప్రవేషము చేసి స్థలాలను కబ్జాలు చేవారని ఆరోపించారు. అలాగే ప్రవేటు వ్యక్తులకు ఇష్టానుసారముగా విక్రయించారని దానిపై సమగ్ర విచారణ చేపట్టి నిజమైన కార్మికులకు న్యాయంచేయాలని కోరారు.

## గడువులోపు పీజీఆర్ఎస్ సమస్యల పరిష్కారం

**– నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూలు మున్సిపల్, మే 11, ప్రభాతవార్తః**

ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమానికి వచ్చే ఆర్జీలకు నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అదేశించారు. సోమవారం స్థానిక ఎంప్లాయిస్ ఎస్బీఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్య క్రమానికి 16 ఆర్జీలు వచ్చాయి. ఆర్జీదారులచే సమస్యలను విన్న కమిషనర్ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్‌రెడ్డి, గిరిరాజ్, ప్రజారోగ్యధికారి డా.ఎం రఘు, ఇంచార్జీ సిటి ప్లానర్ వెంకటరమణ, మేనేజర్ జునైద్, ఆర్వోలు స్వర్ణలత, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎ, బి, సి క్యాంపు క్వార్టర్స్ ఖాళీపై.. అధికారులకు మంత్రి ఆదేశాలు

**: ఈనెల 25లోపు అనధికార నివాసితులు ఖాళీ చేయాలని కలెక్టర్ సూచన**

**కర్నూలు హాస్పిటల్ మే 11 ప్రభాతవార్త :**

కర్నూలు నగరంలోని ఎ, బి, సి క్యాంపు క్వార్టర్స్‌లో అనధికారికంగా నివసిస్తున్న వారిని ఖాళీ చేయించేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లతో కలిసి ఆర్ అండ్ బి, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఏ బి సి క్యాంపుల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అవసరమైన చర్యల్లో భాగంగా అక్కడ అనధికారికంగా నివాసముంటున్న వారిని ఖాళీ చేయించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ, ఎ, బి, సి క్యాంపు క్వార్టర్స్‌లో అనధికారికంగా నివసిస్తున్న వారు ఈ నెల 25వ తేదీలోపు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించిన చర్యలను వెంటనే అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదుకు సరైన ఎండార్స్మెంట్ ఇవ్వాలి

**: పిజిఆర్యస్ ద్వారా 286 దరఖాస్తులు**

**నంద్యాల, మే 11,ప్రభాతవార్త**

**ప్రతినిధి :**

జూప్రజలు సమర్పించే ప్రతి ఫిర్యాదును పూర్తి స్థాయిలో పరిశీలించి వాటికి సరైన ఎండార్స్మెంట్ ఇచ్చి అర్జిదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు రాజకుమారి అదికారులను అదేశించారు. సోమవారము పిజిఆర్యస్‌హాల్లో ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. డిఆర్ఓ రాంనాయక్ నోడల్ అదికారి ఉమామహేశ్వరి అర్జిఓలు వివిద శాఖల జిల్లా అదికారులు పాల్గొన్నారు.ఈసందర్భము అమె మాట్లాడుతూ అర్జీదారులు సమర్పించే ప్రతి వినతినీ క్షుణంగా పరిశీలించి సమస్యకు అనుగునంగా స్పష్టమైన ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. అలా చేయడము ద్వారా దరఖాస్తులు తిరిగి రీఓపన్ కాకుండా ఉండటముతో పాటు అర్జిదారుడు పూర్తి స్థాయిఒ సంతృప్తి చేందె అవకాశము ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం ఉవ ముఖ్యమంత్రి కార్యాలయం స్థాయిలో కేఉడా రీఒపన్ అయిన దరఖాస్తులను స్వయంగా పరిశీలిస్తున్న నేపద్యములో అదికారులు ప్రత్యేకర శ్రర్దతో వ్యవహరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిస్కారంలో నిర్లక్ష్యం వహించడము లేదా సరైన ఎండార్స్మెంట్ ఇవ్వక పోవడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగనిస్తుందన్నారు. జిల్లాలో మొత్తం 5306 దరఖాస్తులు రీఒపన్ కాగా వాటిలో 5064 దరకాస్తులను పరిస్కరించినట్లు తెలిపారు.ఇంకా పెండింగులో ఉనక్న 242 దరఖాస్తులపై సంబందిత అర్జిదారులతో నేరుగా మాట్లాడి త్వరితగతిన పరిస్కారంన చూపించాలని అదికారులను అదేశించారు. అదేవిదముగా ముఖ్య మంత్రికార్యాలయం పరిదిలో 171 దరఖాస్తులు రీఒపన్ కాగా అందులో 166 దరకాస్తులు పరిస్కరించామని మిగిలిన 5దరఖాస్తులు పరిస్కారానికి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉవ ముఖ్యమంత్రి కార్యాలయం పరిదిలో రీఒపన్ అయిన అన్ని దరఖాస్తులను పూర్తిగా పరిస్కరించినట్లు వెల్లడించారు.

## హనుమాన్ శోభాయాత్రకు.. కట్టుదిట్టమైన భద్రత..!

**: ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్**

**నంద్యాల మేం 11 ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల పట్టణ కేంద్రంలో రేపు జరగనున్న హనుమాన్ శోభాయాత్రను పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా, యాత్ర ప్రశాంతంగా సాగేలా జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఈ మేరకు జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ స్వయంగా పర్యటించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

**రూట్ మ్యాప్ పరిశీలన:** శోభాయాత్ర ప్రారంభ ప్రదేశం నుండి చివరి వరకు గల ప్రధాన కూడళ్లు మరియు సున్నితమైన ప్రాంతాలను ఎస్పీ గారు స్వయంగా సందర్శించారు. ఊరేగింపు సాగే మార్గాల్లో ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

**సీసీ కెమెరాల నిఘా :** యాత్ర సాగే పొడవునా సీసీటీవీ కెమెరాల ద్వారా కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని ఆయన తెలిపారు. అంతేకాక ప్రతి అంశం డ్రోన్ కెమెరాలతో క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం కంట్రోల్ రూమ్ సందర్శించి సిబ్బందికి దిశానిర్దేశం చేయడం జరిగింది.

**సిబ్బందికి దిశానిర్దేశం :** విధుల్లో ఉండే పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు విన్నపం: శోభాయాత్రను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, పట్టణ ప్రజలు మరియు భక్తులు పోలీసులకు సహకరించాలని జిల్లా ప్రజలను ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ ఎం. జాహ్నవి ఆల్ఫోన్స్ గారు, ఇన్స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి, అస్రార్ భాష, సురేష్ ,శోభాయాత్ర నిర్వాహకులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి రాతి విగ్రహ ప్రతిష్ట

**కర్నూలు అర్బన్ మే 11 ప్రభాతవార్త**

వీకర్ సెక్షన్ కాలనీలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 18 అడుగుల శ్రీ వీరాంజనేయ స్వామి రాతి విగ్రహం, పీఠంతో కలిపి 28 అడుగుల మహా విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు కాటసాని రామభూపాల్ రెడ్డి ను ఆహ్వానించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఆయన మాట్లాడుతూ ప్రజలం దరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించిన కాటసాని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొంది స్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అక్కిమి హనుమంత రెడ్డి, వార్డు నాయకులు పల్లె ప్రతాప్ రెడ్డి, గంగులు, చిన్న మాధవ స్వామి, నాయుడు, రాజు, పామయ్య, ఎరుకల రాజు, ఎ. మధు, భాస్కర్ రెడ్డి, వెంకటేష్, అయ్యన్న, సూర్య ప్రకాష్ రెడ్డి, రమణ, వడ్డే నాగరాజు, డీలర్ ఖాదర్, పర్ల తిమ్మన్న, మాబుష, చాకలి శేఖర్, షరీఫ్, విషు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వైకాపా కార్యకర్తలకు అండగా ఉంటా : మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

**: వైకాపా కార్యకర్తపై తెదేపా వర్గీయుల దాడి..**

**: ప్రజాస్వామ్యంలో హింసాత్మక ఘటనలు మంచిది కాదన్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి..**

**వెల్దుర్తి,మే 11, ప్రభాతవార్త :**

మండలంలోని ఫ్యాక్షన్ గ్రామాల్లో ఒకటైన మల్లేపల్లి గ్రామ సమీపంలో వైకాపా నాయకులు అనంతరెడ్డి వర్గీయుడైన వైకాపా కార్యకర్త వీరేష్ ఆచారి పై తెదేపా నాయకులు రమణారెడ్డి వర్గీయులు సోమవారం రాడ్లతో దాడికి దిగారు. బాధితుల వివరాల మేరకు వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోగల మల్లేపల్లి బస్టాప్ వద్ద (ఏబీ 44) మల్లేపల్లి గ్రామ వై ఎస్ ఆర్ సి పి నాయకుడు అనంతరెడ్డి వర్గానికి చెందిన వీరేశ్ ఆచారిని తెలుగుదేశం పార్టీ మల్లేపల్లి గ్రామ నాయకుడు రమణారెడ్డి వర్గానికి చెందిన చంద్రారెడ్డి, దుర్గా నాయుడు, అయ్య స్వామి, మరియు బోయ చిన్న మాదన్న లు కలసి వీరేశ్ ఆచారిని రాడ్లతో కొట్టగా కొట్టగా రక్త గాయాలయ్యాయి. వీరేశ్ ఆచారిని చికిత్స నిమిత్తము 108 అంబులెన్స్ లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై వెల్దుర్తి సర్కిల్ సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎస్సై నరేష్ దాడికి పాల్పడిన వారిని విచారిస్తున్నట్లు తెలిసింది. ముందు జాగ్రత్త చర్యగా గ్రామాన్ని సందర్శించి బందోబస్తు చర్యలు చేపట్టారు. వైకాపా కార్యకర్తలపై హింసాత్మక ఘటనలు మంచిది కాదన్న మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి... వైకాపా కార్యకర్తలకు తాను అండగా ఉంటానని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి భరోసా ఇచ్చారు. మండలంలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకుల అనంతరెడ్డి వర్గీయుడైన వీరేష్ ఆచారి పై అదే గ్రామానికి చెందిన రమణారెడ్డి వర్గీయులు దాడి చేశారు. ప్రజాస్వామ్యంలో హింసాత్మక ఘటనలు మంచిది కాదని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. కుటుంబంతో కలిసి తన గ్రామానికి వెల్దుర్తి నుంచి బైక్ పై వెళ్తున్న వీరేష్ ఆచారిపై దారి మధ్యలో తెదేపా వర్గీయులు అటకాయించి ఇనుపరాడ్లతో దాడి చేయడం ఘోరమన్నారు. ఇలాంటి ఘటనలపై పోలీసు అధికారులు తెదేపా నాయకులు పై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. వైకాపా కార్యకర్త పై దాడి జరిగిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించి బాధితునికి ధైర్యం చెప్పారు. కూటమి ప్రభుత్వంలో వైకాపా నాయకులు, కార్యకర్తలపై దాడులు ఎక్కువయ్యాయన్నారు. మరికొన్ని చోట్ల హత్యలు జరుగుతున్నాయన్నారు.గ్రామ వైకాపా నాయకులు అనంతరెడ్డి తో ఆమె మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు

## శ్రీశైలం మల్లన్నకు వెండి నాగాభరణం సమర్పణ

**శ్రీశైలం ప్రాజెక్ట్ మే 11, ప్రభాతవార్త :**

అష్టాదశ శక్తి పీఠం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మల్లన్నకు అన్నమయ్య జిల్లా మదనపల్లి వాస్తవ్యులు యం.దినేష్ కుటుంబ సభ్యులు అయిదు శిరస్సులతో కూడిన వెండి నాగాభరణాన్ని దేవస్థానమునకు సోమవారం నాడు సమర్పించారు.ఈ వెండి నాగాభరణం బరువు 2 కేజీల 610 గ్రాములు కలిగి ఉంటుందని దాతలు తెలిపారు. ఈ క్రమంలోనే ఆలయ ప్రాంగణములోని ఆశీర్వచన మండపములో దాతలు వీటిని అమ్మవారి ప్రధానార్చకులు విజయస్వామి, వేదపండితులు గంటి రాధకృష్ణశర్మ, అమ్మవారి ఆలయ పర్యవేక్షకులు గంజి రవి, అమ్మవారి ఆలయం ఇన్స్పెక్టర్ కె. మల్లికార్జున, గుమాస్తా సావిత్రిలకు అందజేశారు. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది.

## టిడ్కో నివాసాల్లోనే సంక్షేమాలు అందించాలి..

**: కురువ కార్పొరేషన్ చైర్మెన్ మాన్వీ దేవేంద్రప్ప..**

**ఆదోని, మే11, ప్రభాతవార్త**

**ప్రతినిధి ;**

ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పెన్షన్ , రేషన్ ను టిడ్కో ఇళ్లలో నివాసం ఉంటున్న వారికి ఆ ప్రాంతం లోనే అందించాలని రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మెన్ మాన్వీ దేవేంద్రప్ప మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ కు వినతి పత్రం అందించారు.ఆదివారం టిడ్కో గృహాల్లో నివాసం ఉంటున్న ప్రజల వద్దకు చేరుకుని వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో సుమారు 250 కు పైగా నివాసాలు ఉంటున్న పెన్షన్ ,రేషన్ విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మాన్వీ దేవేంద్రప్పతో వారు మొరపెట్టుకున్నారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కమిషనర్ వద్దకు దేవేంద్రప్ప చేరుకుని ప్రజలకు ప్రభుత్వ అవసరాలు ,సంక్షేమాలు వారు ఉన్న గడప వద్దకే అందించాలన్నారు . అవసరమైతే విషయాన్ని కలెక్టర్ దృష్టికి సైతం తీసుకెళ్తామన్నారు

## పాత బకాయిలు చెల్లించని దేవస్థాన భూములపై మే 12న వేలం

**బనగానపల్లె, మే 11**

**ప్రభాతవార్త :**

మండలంలోని ఎర్రమల కొండల్లో వెలిసిన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంకు చెందిన హక్కు భుక్త భూముల కౌలుదారులకు దేవస్థానం అధికారులు ముఖ్య ప్రకటన విడుదల చేశారు. దేవస్థానానికి సంబంధించిన భూములపై పాత బకాయిలు మరియు మునుగుత్త (2026-2027) చెల్లించని కౌలుదారుల భూములను ఈ నెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు సహాయ కమిషనర్ మరియు జేవో ఆలయ కార్యనిర్వహణ అధికారి డి. పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ బండి మోళీశ్వర రెడ్డి లు వెల్లడించారు.

## వైద్య సేవల్లో జిల్లాకు ఏ గ్రేడ్ లక్ష్య సాధనలో ప్రతిభపై కలెక్టర్ హర్షం

**కర్నూలు హాస్పిటల్ మే 11 ప్రభాతవార్త**

కర్నూలు జిల్లాలోని సెకండరీ హెల్త్ పరిధిలో గల ఆసుపత్రుల పనితీరును ఆధారంగా చేసుకుని నిర్వహించిన హాస్పిటల్ యాక్టివిటీ ఇండికేటర్ గణనలో జిల్లా సమగ్రంగా ఏ గ్రేడ్ సాధించిందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. 2025 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు ఆసుపత్రుల పనితీరును పరిశీలించి ఈ గ్రేడింగ్ ఇచ్చినట్లు వెల్లడించారు. మాతా శిశు సంరక్షణ ఆసుపత్రి ఆదోని, ప్రాంతీయ వైద్యశాల ఎమ్మిగనూరు, కోడుమూరు, వెల్దుర్తి, పత్తికొండ, ఆలూరు సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఏ గ్రేడ్ సాధించగా, ఓర్వకల్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి బి గ్రేడ్ లభించిందన్నారు. ఓపి, ఐపి సేవలు, ప్రసవాలు, శస్త్రచికిత్సలు, బెడ్ ఆక్యుపెన్సీ వంటి అంశాల్లో మెరుగైన ఫలితాలు రావడం వల్ల ఈ గుర్తింపు లభించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం బి గ్రేడ్‌లో ఉన్న ఓర్వకల్ ఆసుపత్రిని కూడా త్వరలోనే ఏ గ్రేడ్ స్థాయికి తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యశాఖ యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.